ఆగస్టు 29, 2002

## నాణేల పంపిణీలో ఏజెన్సీ సేవలను వినియోగించనున్న రిజర్వు బ్యాంకు

నాణేలను ప్రయోగాత్మకంగా పంపిణీ చేయడం కోసం వివిధ ఏజెన్సీల నుండి భారతీయ రిజర్వు బ్యాంకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. నాణేల పంపిణీ చేయనున్న ఈ ఏజెన్సీ సంస్థలకు బ్యాంకు సర్వీస్ చార్జీలను కూడా చెల్లిస్తుంది. బ్యాంకు కౌంటర్ల నుండి తీసుకొన్న ప్రతి నాణేల బ్యాగ్‌కు రూ.లు 250/- చొప్పున చెల్లిస్తారు. కాగా ఈ ఏజెన్సీ సంస్థలు ప్రజలకు నాణేల ముఖవిలువకే పంపిణీ చేయవలసి ఉంటుంది. ఎటువంటి కమీషన్, చార్జీలను వసూలు చేయరాదు. ఈ నాణేలు రూ.1/-, 2/-, 5/- డినామినేషన్ల లోనూ, 25 పైసలు, 50 పైసల చిల్లర నాణేలు గాను లభ్యమవుతాయి.

ప్రభుత్వరంగ సంస్థలు, సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు ప్రసిద్ధిచెందిన జాతీయ, ప్రాంతీయ, సాంఘిక, సంక్షేమ సంస్థలు, ఈ నాణేల పంపిణీలో పాలు పంచుకొనే నిమిత్తం బ్యాంకును సంప్రదించవచ్చును. ఎంపికయిన సంస్థలు తీసుకొన్న నాణేల బ్యాగుల పూర్తి విలువను బ్యాంకుకు ముందే చెల్లించాల్సి ఉంటుందన్నటువంటి కొన్ని నిబంధనలకు లోబడి, ఈ పంపిణీని చేపట్టవలసి ఉంటుంది. నాణేల బ్యాగుల ముఖవిలువ ఈ క్రింది విధంగా ఉంటుంది.

| | | |
|---|---|---|
| 25 పైసలు | -- | రూ. 1,250/- |
| 50 పైసలు | -- | రూ. 2,500/- |
| రూ. 1/- | -- | రూ. 2,500/- |
| రూ. 2/- | -- | రూ. 5,000/- |
| రూ. 5/- | -- | రూ. 10,000/- |

రిజర్వు బ్యాంకు ఈ సంస్థలకు నెలకొకసారి బ్యాగుకు రూ.250/- చొప్పున నెలలో తీసుకొన్న మొత్తం నాణేల విలువపై లెక్కకట్టి చెల్లిస్తుంది. భద్రతా, రవాణా ఏర్పాట్లు ఆయా సంస్థలు, తమ స్వంత ఖర్చుపై చేసుకోవాల్సి ఉంటుంది.

బ్యాంకు ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసిన ఈ పథకాన్ని ఆరు నెలల కాలానికి అమలు చేస్తారు. సంస్థల గత వ్యాపార అనుభవాలు, తీరుతెన్నులను బట్టి వాటిని ఎంపిక చేస్తారు. ఎంపికయిన బ్యాంకులు/సంస్థల నాణేల పంపిణీలో వాటి పనితీరును అనుసరించి, తర్వాతి కాలానికి ఈ పథకాన్ని కొనసాగిస్తారు. ఒక నెల నోటీసుతో రిజర్వు బ్యాంకు ఈ పథకాన్ని రద్దు చేసే అధికారాన్ని కలిగి ఉంటుంది. ఈ పథకానికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ, తుదకు పథకాన్ని రద్దు చేయడం లాంటి వాటితో సహా, రిజర్వు బ్యాంకుదే తుది నిర్ణయం.

ఆసక్తి కలిగిన సంస్థలు అహ్మదాబాదు, బెంగుళూరు, భోపాల్, భువనేశ్వర్ , చండీగడ్, చెన్నై, గువాహతి, హైదరాబాద్, జైపూర్ ,

జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, నాగపూర్, న్యూఢిల్లీ, ముంబయి, నవి ముంబై (బేలాపూర్), పాట్నా, తిరువనంతపురం లలో గల బ్యాంకు ప్రాంతీయ సంచాలకులను గాని లేదా కరెన్సీ నిర్వహణ విభాగం యొక్క చీఫ్ జనరల్ మేనేజరు, కేంద్ర కార్యాలయం, ముంబయిను గాని సంప్రదించవచ్చును.

నాణేలు ప్రజలకు చేరువయ్యేందుకు తీసుకొన్న చర్యల్లో భాగంగా గోవా, మహారాష్ట్రలలో నాణేల సరఫరా చేయడం కోసం బ్యాంకు తపాలాశాఖ ముంబాయి వారితోనూ, హిమచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో సరఫరా కోసం ఆ రాష్ట్రంలో రోడ్డు రవాణా సంస్థతోనూ ఒప్పందాలను చేసుకున్న విషయం బ్యాంకు గుర్తు చేసింది.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/230.